# అమ్మా... మాకు నువ్వే కావాలి!

**అడపా చిరంజీవి**

"అమ్మా...జడ వెయ్యి" అంటూ వంట చేస్తున్న మంజుల దగ్గరకొచ్చి కొంగుపట్టి లాగింది, మూడో తరగతి చదువుతున్న చందన.

"వస్తున్నానమ్మా, ఒక్క నిముషం. కూరగిన్నె దింపగానే నీకు జడవేస్తాను, సరేనా!" అంటూ సౌమ్యంగా కూతుర్ని అనునయించి, గరిటతో కూర కలపసాగింది మంజుల. తల్లినే చూస్తూ నిలబడింది. చందన.

అప్పటికి మంజుల కొడుకు అభినవ్ కూడా స్కూలుకి రెడీ అయ్యాడు. వాడు ఐదో తరగతి చదువుతున్నాడు.

తండ్రితో జరిగిన గొడవల ఫలితంగా అమ్మ తమను తీసుకొచ్చేసిందని వాళ్లకి తెలుసు. కానీ కారణం ఏమిటనేది ఆ పసి హృదయాలకి తెలీదు. తరచుగా అమ్మ దేనిగురించో బాధపడుతూండటం వాళ్లు చూస్తూనే వున్నారు. అందుకే, ఒకరోజు ఆటల సమయంలో ఆ పిల్లలు కూడబలుక్కున్నారు. అమ్మను ఏ విధంగానూ బాధపెట్టకూడదనీ,అమ్మ చెప్పిన మాటను జవదాటకూడదనీ ఒట్లు వేసుకున్నారు.

ఆ రోజునుంచీ తన పిల్లల్లో వచ్చిన మార్పుని మంజుల గమనించకపోలేదు. కానీ

"సూరమ్మత్తా! ఈ విషయం తెలుసా నీకు, ధర్మారాయుడుగారమ్మాయి మంజుల లేచిపోయిందట!" గుసగుసగా చెప్పింది రామాయమ్మ.

కానీ ఆమె గొంతు పెద్దగానే వినిపించేసరికి పక్కనున్న తులసమ్మ ప్రతిస్పందించింది. "నువ్వు చెప్పింది నిజమేనా అక్కా!"

అయ్యో రామా! అబద్ధాలాడాల్సిన కర్మ నాకేంటి, వూరంతా కోడై కూస్తుంటే!" అని రామాయమ్మ తన మాటను బలపరిచేసరికి సూరమ్మ ముక్కున వేలేసుకుంది."ఈ కాలం ఆడపిల్లలు బరితెగించిపోతున్నారు."

"ఒళ్లు కొవ్వెక్కి, తిన్నది అరగక ఇలాంటి పాడుపనులు చేస్తున్నారు" వత్తాసు పలికింది తులసమ్మ.

అయినా ఇదేం పోయేకాలం!ఇద్దరు పిల్లల తల్లయి వుండి, ఇలా మొగుణ్ని వదిలేసి పోవడమేంటి? సమాజం ఏమనుకుంటుందోననే ఇంగితం వుండక్కర్లేదూ!" అంది సూరమ్మ.

"ఎవరేం అనుకుంటే దానికేంటి? బుద్ధి పెడదోవ పడితే, ఎవరైనా అంతే!" సత్యశోధన చేసినట్టు చెప్పింది తులసమ్మ.

"వెలుతూ వెలుతూ పిల్లల్ని కూడా తీసుకుపోయిందట" మరో మాట చెప్పింది రామాయమ్మ.

"దాని మొగుడు వొట్టి వాజమ్మలా వున్నాడు, అది పిల్లల్ని తీసుకుపోతుంటే ఎలా వూరుకున్నాడు?"

మళ్లీ గొంతు కాస్త తగ్గించింది రామాయమ్మ. "ఆ పిల్లలు వాడికి పుట్టినవాళ్లు కాదట! అది ఎవడికో కన్నదట!"

విన్నదానికి మరికాస్త కల్పన జోడించి ఆమె చెప్పిన మాటలు నిజమని నమ్మిన ఆ ఇద్దరు అమ్మలక్కలూ నోటితో విచిత్రమైన శబ్దాలు చేస్తూ, ముక్కున వేలేసుకున్నారు.

"మొగుడు అనుమానించాడు' అనే మాట ఇలాంటి అమ్మలక్కల చెవిన పడి, దానికి చిలవలు పలవలు చేరి, చివరికి ఆమె బతుకు నడివీధిపాలైంది.

అందుకే అంటారు, ఆడదానికి ఆడదే శత్రువని! నిజాలు ఎవరికీ అవసరం లేదు. అబద్ధాల మెరుపులు దిద్దుకున్న అభూతకల్పనలే కావాలి!

మనిషిని చెడు ఆకర్షించినంతగా మంచి ఆకట్టుకోదు. అందుకే, కొందరి బతుకులు తుఫానులో ఓడలవుతాయి. ఆ తాకిడిని తెచ్చేది మాత్రం, నిస్సందేహంగా సమాజమే!

**ఆంధ్రప్రభ ఆదివారం అనుబంధం- ఎ.వి.కె.ఎఫ్. (అమెరికా) కలిసి నిర్వహించిన దీపావళి కథల పోటీలో సాధారణ ప్రచురణకు స్వీకరించిన కథ**

తుఫానులో నావలా చిక్కుకుపోయిన మంజుల మనఃసంఘర్షణ ఎవరికి కావాలి?

మూడుముళ్ల బంధాన్ని కాదని గడప దాటిన ఆమె మానసిక క్షోభ ఎంతమందికి అర్థమౌతుంది?

చూసేవన్నీ నిజాలు కావని చెప్పడానికి మంజుల జీవితమే సజీవ సాక్ష్యం!

000



ఆ లేత మనసులు తీసుకున్న నిర్ణయం ఆమెకి తెలీదు.

చందనకి జడ వేసి, వాళ్లిద్దరి బ్యాగులూ తీసుకుని వీధిలోకి నడిచింది మంజుల. పిల్లలు ఆమె వెనకే వచ్చారు. మరో ఐదు నిముషాలకి ఆటో వచ్చింది.

పిల్లల్ని ఆటో ఎక్కించి, టాటా చెప్పింది. ఆటో వెళ్లిపోయింది. మంజుల ఇంట్లోకి వచ్చి, చీర మార్చుకుని త్వరత్వరగా రెడీ అయింది.

కంచంలో అన్నం, కూర కలిపింది. అది కొంచెం బాక్సులో పెట్టుకుంది. కొంచెం తిన్నది. మంచినీళ్లు తాగి హడావిడిగా బయలుదేరింది.

హేండ్‌బ్యాగ్ భుజానికి తగిలించుకుని, ఇంటికి తాళం వేసి బస్టాపు వైపు కదిలింది మంజుల.

[illegible] పోర్షన్‌లో అద్దెకుంటున్న ఆమె, ఐసిఐసిఐ బ్యాంకులో క్లర్క్‌గా పనిచేస్తోంది.


అదృష్టంకొద్దీ ఆమె బస్టాపుకి చేరిన రెండు నిముషాలకే బస్సు వచ్చింది. ఆరోజు అంత రష్ లేకపోవడం వల్ల ఆమెకి సీటు దొరికింది. ఈ బిజీ లైఫ్‌లో కొంచెం సౌకర్యం కోసం స్కూటీ తీసుకోవాలని వున్నా మళ్లీ వద్దనుకుంది. పిల్లల భవిష్యత్తుకి తను చాలా డబ్బు దాచిపెట్టవలసి వుంటుంది. తన సౌకర్యాలనీ, సౌఖ్యాలనీ పక్కన పెడితేనే అది సాధ్యమని తెలుసుకాబట్టే స్కూటీ ఆలోచన మానుకుంది. కొంచెం కష్టమే అయినా సిటీ బస్సులనే నమ్ముకుంది.

కిటికీ దగ్గర కూర్చున్న మంజుల ఆలోచనలు సిటీబస్సుతో పోటీ పడుతున్నాయి.

తన జీవితం ఎందుకిలా అయింది?"

తరచుగా వచ్చే ప్రశ్న అది.

'ఎవరికీ అపకారం తలపెట్టని తనకే ఎందుకిలా కావాలి?' అది జవాబు దొరకని ప్రశ్న.


కథా నిలయం
శ్రీకాకుళం

పెళ్లి తర్వాత జీవిత పుటల్ని తిరగేస్తే, ఆమెకి మిగిలింది చేదు అనుభవాలే! అడుగడుగునా అపనిందలు, అవమానాలే! జీవితమంటే విరక్తి పుట్టించే సంఘటనలే!

ఆమె భర్త చక్రవర్తి, స్టేట్ బ్యాంకులో ఆఫీసర్. అతడికి లేని వ్యసనమంటూ లేదు. రోజూ తాగుతాడు. తాగినప్పుడు పేకాడతాడు. పేకాటలో గెలిచినా ఓడినా, ఆ సంతోష దుఃఖాలను తనివితీరా అనుభవించడానికి మళ్లీ తాగుతాడు. అతడికి ఎన్ని అవలక్షణాలు వుండాలో అన్నీ వున్నాయి. వాటన్నింటికీ పెద్దమ్మ, పెళ్లాన్ని అనుమానించడం!

అనుమానించడంలో కూడా చిన్న పెద్దా లేదూ, వావీ వరసా లేదు! ఎవరు పడితే వాళ్లకి రంకు అంటగట్టేస్తూ వుంటాడు. మనస్తాపంతో ఎప్పుడైనా మంజుల ఎదిరిస్తే, ఆమెని కొడతాడు.

ఇద్దరు పిల్లలు పుట్టిన తర్వాత కూడా అతడిలో మార్పు రాలేదు. చూసి చూసీ విసుగెత్తిపోయిన ఆమె, ఆ జీవితంతో రాజీ పడిపోయింది. బానిస బతుకుకి అలవాటు పడిపోయింది.

అయినా అతడికి ఆమెపై కాస్త కూడాడా జాలి లేదు. మనస్సాక్షి లేదు. తన జీవితంలో ఒక్కరూపాయి కూడా ఆమెకివ్వడు. జీతం మొత్తం అతడి వ్యసనాలకే సరిపోవడం లేదు, ఒక ఇంట్లో ఏం ఇస్తాడు? ఆమె తనకొచ్చే జీతంలోనే గుట్టుగా ఇల్లు చక్కబెడుతోంది.

ఒకవైపు అత్తగారి సాధింపులు సరేసరి. అయినా ఆమెని మంచి చేసుకోవడానికి ప్రయత్నిస్తూ, అన్ని అవమానాలు దిగమింగుకుంటోంది మంజుల.

అలాంటి పరిస్థితుల్లో చక్రవర్తి ఆమెని డబ్బు అగడం మొదలుపెట్టాడు. అతడి జీవితం మొత్తం వ్యసనాలకు తగలెయ్యడమే కాకుండా తనను డబ్బు అడుగుతూండటం, ఆమెకి అసహ్యం కలిగింది. అక్కడికీ ఒకటి రెండు సార్లు ఇచ్చింది. పదే పదే డబ్బు కోసం ఒత్తిడి తెస్తుంటే ఇక సహించలేకపోయింది. మరోవైపు అపనమ్మకపు వేధింపులు!

నమ్మకం పునాదిగా లేని కాపురాలు ఎక్కువకాలం నిలబడవు. తన సహనానికీ త్యాగానికీ విలువ లేకుండా పోయేసరికి, అతడి అహంభావం కోటలు దాటుతూండేసరికి, ఆమె ఒక నిర్ణయం తీసుకుంది. వేరే అద్దిల్లు చూసుకుని, పిల్లల్ని తీసుకుని ఇల్లు వదిలి వెళ్లిపోయింది.

భర్త ఆగడాలన్నీ అంతవరకూ ఓపిగ్గా భరించింది. కానీ ఆ పిల్లలు తనకి పుట్టినవాళ్లు కాదని అతడు ఎప్పుడైతే అనుమానించి తనకు మనస్తాపం కలిగించాడో, ఆ క్షణంలోనే ఆమెకి ఓ విధమైన తెగింపు వచ్చేసింది. పిల్లలు పుట్టుకను అనుమానించేవాణ్ని ఈ సమాజం క్షమిస్తుందేమో కానీ తనుమాత్రం అతణ్ని భరించలేదు. అందుకే తను స్వతంత్ర నిర్ణయం తీసుకుని, అనుమానపు భర్తని వదిలిపెట్టి వెళ్లిపోయింది.

ఇరువైపుల బంధువులూ చెప్పిచెప్పినా ఆమె వినలేదు. తమ కాపురం నిలబెట్టమని చక్రవర్తి తన మిత్రుల్ని ఆమె దగ్గరికి పంపించి అడిగించాడు. వ్యసనాలకి బానిసయిన ఆ మనిషిలో ఇక మార్పు రాదని తెలుసుకాబట్టి, ఆమె ఒప్పుకోలేదు.

పుట్టింటివాళ్లు అండగా వుంటామన్నా ఆమె అంగీకరించలేదు.

రెండేళ్లుగా తన పిల్లలే లోకంగా బ్రతుకుతూ జీవన పోరాటం సాగిస్తోంది. 'భర్తని విడిచిన ఆడది' అని సమాజం తనగురించి ఏమనుకున్నా తనకు లెక్కలేదు. ఒకే ఒక్క బాధ్యత తన ముందుంది. తన పిల్లలిద్దర్నీ పెంచి పెద్దచేసి, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే ఆ బాధ్యత. దాన్ని సక్రమంగా తను నిర్వర్తించగలిగితే చాలు. సమాజం నుంచి ఎదురయ్యే ఎలాంటి సవాలునైనా ఇప్పుడు తను ఆత్మస్థయిర్యంతో ఎదుర్కోగలదు.

బస్సు కుదుపుకి ఆలోచనల నుంచి బయటపడింది మంజుల. తను దిగవలసిన స్టాపు వచ్చేసరికి సీటులోంచి లేచింది.

000

ఈ రోజంతా బ్యాంకులో ఆమెకి క్షణం తీరిక లేదు.

మనసు పెట్టే బాధల నుంచి తప్పించే అలాంటి పని వత్తిడే ఆమె ఎప్పుడూ కోరుకుంటుంది. తన పని పూర్తి అయితే, కొలీగ్స్ పనిలో హెల్ప్ చేయడానికి కూడా వెనుకాడదు. అందుకే మంజుల అంటే స్టాఫ్ అందరికీ అభిమానమే!

వినోద్ అనే కొలీగ్ అయితే ఆమెని మరింత ఇష్టపడతాడు. ఇష్టమే కాదు, ఆమె పట్ల అతడికి ఆకర్షణ కలిగింది. కొంతకాలానికి ఆమెను తను ప్రేమిస్తున్నానని గ్రహించాడు. ఇద్దరు పిల్లల తల్లి అని తెలిసి కూడా ఆమె అంగీకారమైతే, మంజులని తను పెళ్లి చేసుకోవాలని నిర్ణయం కూడా తీసుకున్నాడు. ఆ మాట ధైర్యం చేసి ఆమెకి చెప్పాడు. మంజుల కుదరని తేల్చి చెప్పేసినా కూడా, ఆలోచించుకుని చెప్పమని అర్థించాడు. అతణ్ని బాధపెట్టడం ఇష్టంలేక ఆమె అప్పటికి సరేనంది.

వారం గడిచినా జవాబు లేకపోయేసరికి, ఆరోజు ఎలాగైనాసరే ఆమెని అడగాలనుకున్నాడు. బ్యాంక్ అవర్స్ ముగిసే సమయానికి నసుగుతూ ఆమెని అడిగాడు.

మంజుల క్షణం తటపటాయించింది. తర్వాత సంశయాలన్నీ విడిచిపెట్టి తన అభిప్రాయం చెప్పేసింది."మీ ప్రతిపాదనని కాదంటున్నందుకు క్షమించండి వినోద్. నాకు మళ్లీ పెళ్లి చేసుకునే ఆలోచన లేదు, ఇక రాదు."

అంతకుమించి ఆమె మాట్లాడలేదు. అతడు ఇంకెప్పుడూ ఆమె ముందు ఆ ప్రస్తావన తీసుకురాలేదు.

వినోద్ అడిగాడు ఆమె మాట్లాడలేదు. అతడు ఇంకెప్పుడూ ఆమె ముందు ఆ ప్రస్తావన తీసుకురాలేదు.

వినోద్ అడిగాడు కాబట్టి సభ్యత కోసం అతడి గురించి ఒకరోజు బాగా ఆలోచించిన తర్వాతే ఆ నిర్ణయం తీసుకుందామె. వినోద్‌తో పెళ్లి అయితే, ఆ తర్వాత కొంతకాలం బాగానే వుండొచ్చు. కానీ ఏదో ఒక సమయంలో కచ్చితంగా భిన్నాభిప్రాయాలు చోటుచేసుకుంటాయి. ఎంత కాదని వాదించినా ఆ వాదన నిలబడదు. మనుషుల



అభిప్రాయాలు ఎప్పటికప్పుడు మారుతూనే వుంటాయి. వాటిలో ఎప్పటికీ ఓ స్థిరభిప్రాయం వుండదు. ఏవోక పరిస్థితులు కారణమౌతాయి. అప్పుడు అభిప్రాయాలు మారతాయి. ఆ భిన్నాభిప్రాయ భేధాలను దారితీస్తాయి. అప్పుడు అసలు రంగులు బయటపడతాయి. తను, తన పిల్లలు పరిస్థితులు మరింత ఘోరంగా మారుతుంది. అందువల్ల మళ్లీ పెళ్లి అనే ఆలోచనని ఆమె తన మనసు పుస్తకంలోంచి చెరిపేసింది.

రెండునెలల తర్వాత వినోద ఇచ్చిన శుభలేఖ అందుకుని, మనస్ఫూర్తిగా అతడికి శుభాకాంక్షలు చెప్పింది మంజుల.

000

పిల్లల సంరక్షణలో మంజులకి టైము తెలియడం లేదు. ఏ చీకూ చింతా లేకుండా రోజులు గడిచిపోతున్నాయి.

వీలైనప్పుడల్లా పిల్లల్ని పార్కులకీ, ఎగ్జిబిషన్స్‌కీ తీసుకువెళుతోంది. అప్పుడప్పుడూ మనశ్శాంతి కోసం ఆమె పుణ్యక్షేత్రాలకీ వెళుతోంది.

ఒకరోజు ఇంట్లో విశ్రాంతిగా కూర్చున్న తనను తన కూతురు ఏదో అడగాలని వున్నా అడగలేకపోతున్న ఆమె సంశయాన్ని గ్రహించి, ప్రశ్నార్థకంగా చూసింది మంజుల.

"నువ్వు కోప్పడనంటే అడుగుతాను" అంది చందన.

"కోప్పడను, అడుగమ్మా!" అంది.

"అమ్మా! ఇంకెప్పుడూ నాన్న మన దగ్గరికి రారా?" భయపడుతూనే అడిగింది చందన.

మంజుల కొంతసేపు మాట్లాడలేకపోయింది. కూతురు ప్రశ్నకి ఏం జవాబు చెప్పాలో ఆమెకి వెంటనే తోచలేదు.

తను నమ్మిన లక్ష్యానికి కట్టుబడి నిబద్ధతతో బతుకు సమరం సాగిస్తున్న మంజుల కళ్లల్లో చాలాకాలం తర్వాత కన్నీళ్లు నిండుగోదారిలా పొంగాయి.

అవి చూసి, ఆమె పిల్లలిద్దరూ కదిలిపోయారు. చందన అయితే తల్లిని కావలించుకుని మరీ ఏడ్చేసింది."క్షమించమ్మా! ఇంకెప్పుడూ నాన్న గురించి నిన్ను అడగను. ఒట్టు. ఏడవకమ్మా!" అంటూ మంజుల కన్నీళ్లు తుడిచింది.

మీ నాన్న ఒక రారు. మీకు తల్లినయినా, తండ్రినయినా నేనేనమ్మా!" అంటూ, పక్షి తన పిల్లల్ని రెక్కల కింద దాచుకున్నట్టు తన ఇద్దరు పిల్లల్నీ రెండువైపులా బాహువుల్లోకి ప్రేమగా తీసుకుంది.

"మాకు నాన్న వద్దమ్మా. నువ్వే కావాలి! నువ్వుంటే చాలు, ఇంకేమీ అడగం! ఒట్టమ్మా, మాకు నువ్వే కావాలి!" అంటూ తల్లిని ఓదార్చే ప్రయత్నం చేస్తూ మంజులని చేతలతో చుట్టేశారా పిల్లలు.